





బుధవారం 27 ఆగస్టు 2025

పేజీలు : 10


# వినాయకుడి ఆశీస్సులు అందరికీ కలగాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ గణనాథుడి పూజ ద్వారా ప్రతి ఇంటికి సుఖసంతోషాలు,శాంతి, ఐశ్వర్యం కలగాలని అన్నారు. గణేశుడు జ్ఞానానికి, విజ్ఞానానికి, ఐశ్వర్యానికి ప్రతీక అని మనం చేసే ప్రతి కార్యం విజయవంతం కావాలంటే ముందుగా గణనాథుని స్మరించుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని

# నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.



రానున్న 3 సంవత్సరాల్లో వనపర్తి నియోజకవర్గం లోని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యమని, వనపర్తి నియోజకవర్గంను సంబంధిత గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దత్తత నియోజకవర్గం గా తీసుకోవడం జరిగిందని ఇళ్ల మంజూరుకు ఇబ్బందులు ఏమి ఉండవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.1కోటి 90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను ఆయన ప్రారంభించారు. ఈ మార్కెట్ నిర్మాణంతో ఖిల్లా ఘణపురం మండల చిరు వ్యాపారులందరికి మార్కెట్ ఇబ్బందులు తొలిగాయని

# యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లు ప్రత్యేక దృష్టి సారించాలి





నకిలీ విత్తనాలు, యూరియా

కృత్రిమ కొరత సృష్టించిన, అధిక రేటు కు విక్రయించిన డీలర్ పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

యూరియా కు కొరత లేదు.. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు

ప్రతి యూరియా విక్రయించే పి. ఏ.సి.ఎస్., ప్రైవేట్ ఎరువుల డీలర్ షాపుల వద్ద ప్రభుత్వ అధికారిని నియమించి పర్యవేక్షణ చేసేలా బాధ్యతలు అప్పగించాలి

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎం.ఎల్.సి.లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు, ఎస్.పి.లు, వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో యూరియా సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి

# విద్యార్థులు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలి

-లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన



**నాగర్ కర్నూల్ (టౌన్) : 26 ఆగస్ట్** ప్రజా జ్యోతి విద్యార్థులు చట్టాలపై అవగాహనా కల్గి ఉండాలని డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన అన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డి.రమాకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన అధ్యక్షతన జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా విద్యాధికారి,మండల విద్యాధికారులు,షీ- టీం అధికారులు,చిల్డ్రన్ వెల్ఫేర్ అధికారులతో కలిసి ఫోక్సో చట్టాలు,బాల్యవివాహాల పై విద్యార్థులకుఅవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తాన మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి,విద్యార్థినిలకు బాల్యవివాహాలు,ఫోక్సో చట్టాల గురించి అవగాహన కల్గి ఉండాలని అన్నారు.విద్యార్థులకు ప్రాథమిక దశలోనే అవగాహన కల్గిఉండడం ద్వారా సమాజంలో జరుగుతున్న సంఘటనలను సులభంగా ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా పరిధిలోని బిజినపల్లి,తెలకపల్లి,తాడూర్, మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 9వ,10వ,తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో వారికి సులభంగా అవగాహన కల్పించవచ్చన్నారు.వ్యాసరచన పోటీలలో అందరూ విద్యార్థులు పాల్గొనే విధంగా వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం ద్వారా అందరిని భాగస్వామ్యం చేయవచ్చని అన్నారు. వ్యాసరచన పోటీలు బాల్యవివాహాలు, దాని పరిణామాలు,బాలికల రక్షణచట్టాలు,బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గంలో విద్య ప్రాముఖ్యత, పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల కలిగే లాభాలు, నష్టాలు, అనే అంశాలపై సెప్టెంబర్ 10వ, తేదీన ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని,ప్రతి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేస్తామని,వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు చట్టాలపై అవగాహన పెరుగుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, సిడబ్ల్యూసీ మెంబర్ ప్రసన్న, డిసిపిఓ శ్రీశైలం గౌడ్,షీ - టీం అధికారులు, మండల విద్యాధికారులు,కేజీబీవీ కో-ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం** : గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీలు చేస్తునమాని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు.

## అధిక వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి



నర్వ మండలంలోని అధిక వర్షపాతం వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, అదేవిధంగా వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులు గుర్తించి దక్షిణమే ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు, రైతులను ఆదుకుని ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వా లి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు యాసంగి వరి పంటకు రైతులకు రావాల్సిన క్వింటాలకు 500 బోనస్ వెంటనే రైతుల ఖాతాలోజమ చేయాలని నర్వ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వల్ బి ఆంజనేయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పక్షాన డిమాండ్ చేసినారు,

# విదేశాల్లో ఉపాధికి భరోసాగా టామ్ కామ్

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి :** విదేశాల్లో ఉపాధికి భరోసాగా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేష న్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు, అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14?16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ (?32.76? 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ ? ఫిట్టర్ / ఎలక్ట్రిషియ న్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6?10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ ? హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేం దుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ ఎస్. షబ్బా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 26:** మూడు నెలల ఓఏలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి సీఐటీయూ డిమాండ్ ఐకేపీ వివోఏలకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేసి,అదనపు పని భారాలను తగ్గించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు ధరూర్ మండల కేంద్రంలో ఎమ్మార్వో నరేందర్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ,గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్న ఓఏ లపట్ల ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని మూడు నెలలుగా పెండింగ్ లో పెడితే వివోఏలు తమ కుటుంబాలను ఏవిధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు.వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా, జీవోలో లేని పనులు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సంఘాలు ఏర్పాటు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు.వివిధ రకాల యాప్ లను తీసుకువస్తూ అదనపు పని భారాలతో వివోలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ట్యాబ్ నెట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా సాంకేతిక పనులు ఏ విధంగా చేయాలని ప్రశ్నించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు వివోఏలకు ఇచ్చే వేతనానికి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు.ఓఏ లకు ఇచ్చే 5,000 వేతనానికి,ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల అమలు,ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వివోఏల అందర్నీ పర్మినెంట్ చేయాలని, అంతవరకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,ప్రమాద బీమా,ఆరోగ్య భీమా కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని,అర్హులైన ఓఏ లకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఓఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాం అంజి,మండల అధ్యక్షులు ఎం. శ్రీనివాస్,ఓఏ లు భాగ్యమ్మ,అంజి, విజేందర్,శివన్న,అంజి,నాగరాజు పాల్గొన్నారు.

# వలస సహాయ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి



:కోస్గిలో ఎంఆర్ సీ ని ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు26:**నారాయణ పేట జిల్లా కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ వలస సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్తంగా కలిసి మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ట్రస్టు ఫండ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో కోస్గి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇందిరమ్మ గృహంలో( మోడల్ ఇందిరమ్మ ఇల్లు) ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్రాన్ని, కేంద్రానికి సంబంధించిన మొబైల్ వ్యాన్ ను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిజామాబాద్, నారాయణ పేట జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ వలస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాతావరణ మార్పుల వల్ల కలిగే వైపరీత్యాలను తట్టుకునేందుకు, గ్రామాలలోని వలస కుటుంబాలకు, ఆయా కుటుంబాల మహిళలు, యువత కు వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధులను మెరుగు పర్చుకునేందుకు అవసరమైన శిక్షణలు, నైపుణ్యాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే సురక్షితమైన క్రమబద్ధమైన వలసల గురించి వారి మానసిక శ్రేయస్సు గురించి అవగాహన, మార్గదర్శకం, సలహాలు సంప్రదింపుల సేవలను వలస సహాయ కేంద్రం ద్వారా పొందవచ్చని కలెక్టర్ వివరించారు. వలస సహాయ కేంద్రానికి అనుబంధంగా వలస సహాయ కేంద్రం( మారుమూల గ్రామాలకు సమాచారం, అవగాహన కోసం) మొబైల్ వ్యాన్ ఉపయోగపడుతుందన్నారు. వలస సహాయ కేంద్రం, మొబైల్ వ్యాన్ సేవలతో పాటు కేంద్రానికి అనుబంధంగా ప్రవాసీ కౌన్సిలింగ్ సెంటర్ కు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800- 599-1393 పని చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోని కోస్గి మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన,శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. రెండేళ్ల పాటు ఈ వలస సహాయ కేంద్రం సేవలు అందుతాయని చెప్పారు. గత ఫిబ్రవరి లో జిల్లాలో వలసల గురించి తెలుసుకునేందుకు జపాన్ కు చెందిన ఓ సంస్థ సభ్యులు నారాయణపేట కు వచ్చారని ఆమె గుర్తు చేశారు.జిల్లాలో వలసల నివారణకు ఇలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు మరెన్నో రావాలని తద్వారా వలసలు లేని జిల్లాగా నారాయణపేట మారాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, డీఆర్ డీ ఏ మొగులప్ప, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ..ఇలాంటి ప్రాజెక్టులు జిల్లాకు ఎన్నో రావాలని, వాటి ద్వారా జిల్లాలో వలసలు పూర్తిగా నివారించబడాలని అన్నారు. వలస సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్వాహకులను కోరారు.కేంద్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ఫ్ ఆశీర్,సంస్థ ఫీల్డ్ ఫెసిలిటెటవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగు మలేరియా వ్యాధుల పై అవగాహన



**పెబ్బేరు ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈరోజు అనగా తేది. 26.08.2025 మంగళవారము రోజున 7వ వార్డు లో డెంగ్యూ మలేరియా వ్యాదుల నివారణ అవగాహన మరియు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి నిర్వహించడం జరిగినది. ఇట్టి విషయమై లిమునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్ లి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో కుండలలో, టైర్ లలో, కులర్ లలో, పూల కుడి లలో నీరు నిల్వ లేకుండా శుభ్రం గా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ మలేరియా వ్యాదులను అరికట్టడ మనందరి భాద్యత అని తెలిపారు. ఇట్టి కార్యక్రమలలో హెల్త్ సూపర్వైసర్ రాజశేకర్ వార్డు అధికారులు సునీత, పరమేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు





**పెబ్బేరు ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, మెడిసిన్ రిజిస్టర్ మరియు ఓపి రిజిస్టర్ను తనిఖీ చేసినారు, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాత భవనములను శిథిలావస్థలో ఉన్నందునా, వెంటనే కొత్తగా నిర్మాణం చేపడుతున్న భవనము తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు చెప్పినారు, పది రోజుల్లో పూర్తిచేసి మాకు హ్యాండ్ ఓవర్ చెయ్యాలి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు అన్నారు. అలాగే గ్రామంలో మరియు పట్టణంలో డెంగ్యూ, చికున్ గున్యా, సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన పరచాలని వైద్య సిబ్బందికి తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ చంద్ర శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, విజయలక్ష్మి, ఫార్మా ఆఫీసర్ కుమారి ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపులు..

**మాజీ ఎమ్మెల్యే ఆల**

**దేవరకద్ర ఆగస్టు 26 ప్రజా జ్యోతి** బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అక్రమ కేసులు పెట్టి తమ కార్యకర్తలను జైల్లో పెట్టేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అక్రమ కేసులో జైల్లో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ దేవరకద్ర మండల అధ్యక్షుడు జట్టి నరసింహారెడ్డిని ములాఖాత్ లో కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత అక్రమ కేసులో జైల్ లో ఉన్న దేవరకద్ర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జట్టి నర్సింహారెడ్డి ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా జైల్ లో ములఖత్ లో కలిసి పరామర్శించి ధైర్యానిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజా పాలన పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా బీ ఆర్ ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, పాలనను గాలికొదిలేసి బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలపై




అక్రమంగా కేసులు పెట్టించి వారిని చిత్రహింసలకు గురిచేస్తూ రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు. బీ ఆర్ ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కేసులు, పోరాటాలు కొత్త కాదని, ఇలాంటి అక్రమకేసులకు వారు భయపడరని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మున్నూరు బాల్ రాజ్, కర్ణం రాజు, కుర్వ శ్రీను, సత్యం సాగర్, రమేష్ గౌడ్, రాధా కృష్ణ, రాఘవేందర్ రెడ్డి, అస్లోద్దీన్, పొట్టల్ కృష్ణ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, బాలు, కురు మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమైె మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** పర్యావరణ హితమైె ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ సూచించారు. ఆగస్టు 27న వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య తో కలిసి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ లో అమ్ముతున్న వినాయక విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పర్యావరణానికి హాని కలిగించే రంగులతో తయారు చేసి అమ్ముతున్నారని, వాటిని పూజ అనంతరం నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కాలుష్యమై పర్యావరణానికి హాని కలిగిస్తుందన్నారు. రంగులు పర్యావరణం, నీరు కాలుష్యం కావడమే కాకుండా చాలా రోజుల వరకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహం నీటిలో త్వరగా కరిగిపోకుండా ఉంటుందని తెలిపారు. అందువల్ల మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పి పూజించడం వల్ల పర్యావరణాన్ని



కాపాడినవారవుతారని తెలియజేశారు. బి.సి. సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ సంస్థ ద్వారా వనపర్తి జిల్లా ప్రజలకు 2000 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి ద్వారా రూపొందించిన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎ.ఈ.ఎస్ సురేష్, ఎ. ఒ భాను ప్రకాష్, బి.సి. సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ప్రభాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం ఘన్‌పూర్ మండలంలో పర్యటించి వివిధ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లకు వానాకాలం (ఖరీఫ్), రబీ సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు వాటి సరఫరాపై తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తనిఖీలలో భాగంగా లక్ష్మీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌ను సందర్శించి, అనంతరం శ్రీనివాస ఇండస్ట్రీస్‌ను పరిశీలించారు. చివరగా, ఘన్‌పూర్ గ్రామంలోని శ్రీరామ ఇండస్ట్రీస్‌కు వెళ్లి ధాన్యం మిల్లింగ్ ప్రక్రియను, సీఎంఆర్ డెలివరీల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ బియ్యంను పౌరసరఫరాల



శాఖకు అప్పగించడంలో ఎటువంటి అలసత్వం వహించరాదని రైస్ మిల్లర్లను గట్టిగా హెచ్చరించారు. సీఎంఆర్ డెలివరీలలో ఏ మాత్రం జాప్యం జరిగినా ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణిస్తుందని, సంబంధిత రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యాల సాధన దృష్ట్యా మిల్లర్లు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. జిల్లా పౌర సరఫరాల అధికారి (డిసిఎస్ఓ) కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ జగన్మోహన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం



**పెబ్బేరు ఆగస్టు 26( ప్రజా జ్యోతి):** పెబ్బేరు పురపాలక సంఘం లో, వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రాహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మిమున్సిపల్ కమీషనర్ ఖాజా ఆరిఫుద్దీన్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించడం వలన భక్తి తో పాటు పర్యవరణాన్ని కాపాడిన వాళ్ళమవుతము. అలగే మట్టి విగ్రహం పర్యావరణహితమైనది, రంగులు, రసాయనాలు లేనిది, నీటిలో సహజంగా కరిగిపోతుంది, కావున నీటి వనరులకు హాని కలిగించదు. ఇది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని నివారిస్తుంది. కావున పట్టణ ప్రజలు మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఘాట్ ను సందర్శించిన ఎస్ ఐ కె.రవి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 26:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి వినాయక నిమజ్జన ఘాట్ ను



సందర్శించి అక్కడ కావాల్సిన ఏర్పాట్లను బారికేడ్స్,లైటింగ్ ఘాట్ కు వెళ్లే రోడ్డు గురించి సంబధిత అధికారులతో కలిసి వాటి ఏర్పాట్లను పరిశీలించిన ఇటిక్యాల ఎస్ ఐ కె.రవి,వారి సిబ్బంది.

## పొన్నకల్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

**?అడ్డాకుల. ఆగస్టు 26( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో



పోచమ్మ బోనాల పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మహిళలు బోనం కుండలతో గ్రామంలో తిరుగుతూ అమ్మవారి ఆలయానికి వెళ్లి బోనం కుండలు సమర్పించారు. యువకులు నాటు కోళ్లను అమ్మవారి ఆలయము చుట్టూ తిప్పుతూ ఇండ్లకు చేరుకున్నారు. అనంతరం మహిళలు అమ్మవారికి బోనం, కొబ్బెరికాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పంటలు మంచిగా పండాలని, ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# దేవరకద్ర నియోజకవర్గానికి యూరియాను అధికంగా కేటాయించాలి..

దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర ఆగస్టు 26 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి అధికంగా యూరియా కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధికారులతో యూరియా పంపిణీకి సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ , సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో సహచర ఎమ్మెల్యేలతో దేవరకద్ర ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధికంగా దేవరకద్ర నియోజకవర్గంలో వరి సాగు అవుతుందని, దేవరకద్ర నియోజకవర్గానికి యూరియాను అదనంగా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.యూరియా కొరతకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఆయన అన్నారు. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా యూరియా కొరత నెలకొందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ యూరియా కొరత ఉందని, అక్కడ కూడా రైతులు ఆందోళన చేస్తున్నారని ఆయన అన్నారు. యూరియా కొరతకు కారణమైన



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బిఆర్ఎస్ నాయకులు కేసులకు భయపడి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్ ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మరని బిఆర్ఎస్ నాయకుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్సీ శ్రీ. కూచుకుళ్ళ దామోదర రెడ్డి , ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు. పర్నికా రెడ్డి , కసిరెడ్డి నారాయణ రెడ్డి , రాజేష్ రెడ్డి , మేఘా రెడ్డి డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు యువత ముందుకు

-మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన ఖానాపూర్ యువకులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు క్రియాశీలకంగా పని చేస్తామని స్వచ్ఛందంగా గ్రామ గ్రామాన యువకులు పార్టీలు చేరుతున్నారని జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామస్తులు, యువకులు డాక్టర్ మణికంఠ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకునేందుకు జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఉన్న సమస్యలను డాక్టర్ మణికంఠ గౌడ్ ప్రజలు అడిగి తెలుసుకుంటున్న సందర్భంలో ఖానాపూర్ గ్రామ భవన నిర్మాణ కార్మికులు (తాపీ మేస్త్రి సంఘం) యువకులు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన విధి విధానాలకు,పార్టీ ఆశయాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా డాక్టర్ మణికంఠ గౌడ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ యువకులకు జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా అండగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరు కూడా గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అధినేత ఆదేశాలతో పోటీ చేసే అవకాశం ఉంటుంది కావున



ఇప్పటినుండి ప్రజల్లోకి పార్టీని తీసుకువెళ్లాలని అప్పుడే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఇప్పటికే పార్టీ అధినేత ఆశయాలు ఆలోచన విధి విధానాలు ప్రజల దృష్టికి చేరుతున్నాయని మన వంతుగా కష్టపడితే రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేసే అవకాశం ఉంటుందన్నారు. కావున నూతనంగా చేరిన ప్రతి ఒక్క జనసేనకుడు మీ గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రశ్నించి ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా జనసేన పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ భవన నిర్మాణంలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ నిర్మాణం చేసేందుకు తమవంతుగా క్రియాశీలకంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్,గౌడి బాల్రెడ్డి,వెంకటరెడ్డి,ఈడిగి రమేష్ గౌడ్,ఈడిగి ఆనంద్ గౌడ్,రుద్రసముద్రం రాములు,చాకలి బాలకృష్ణ,దేశం సంతోష్,ఉజెల్లి అశోక్ కుమార్,ఈడిగి యోగినాథ్ గౌడ్,ఈడిగి రాధా కృష్ణ గౌడ్,రవికుమార్ పాకిరన్న రవి,పాకిరన్న గారి నరేష్ కుమార్ తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్నులు వద్దు పేపర్ పెన్నులే ముద్దు

ప్రకృతిని నాశనం చేస్తున్న

ప్లాస్టిక్ పెన్నులకు చెక్ పెడదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**నర్వ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి )** ప్లాస్టిక్ పెన్నులు వద్దు పేపర్ పెన్నులే ముద్దు అనే నినాదంతో జనవిజ్ఞాన వేదిక విజ్ఞాన దర్శిని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్, సభ్యులు రామకృష్ణులు మంగళవారం నారాయణపేట జిల్లా నర్వ పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్ తో పేపర్ పెన్నులను ప్రారంభింపజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్లాస్టిక్ పెన్నులను తిరస్కరించి పేపర్ పెన్నులను వాడేలా విద్యావంతులకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు,




ప్లాస్టిక్ పెన్నులు వాడే ప్రతి ఒక్కరూ పేపర్ పెన్నులను వాడి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలిపారు, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలను కూడా పర్యావరణ కాపా పడాలని ప్రతి ఒక్కరు కృషి చేస్తూ సహకరించాలని కోరారు

## ఆకట్టుకున్న టి ఎల్ యం మేళా....విద్యాభివృద్ది విశేష కృషి..

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.



**దేవరకద్ర ఆగస్టు 26 ప్రజా జ్యోతి** విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర లోని శ్రీనివాస్ గార్డెన్స్ లో జరిగిన మండల స్థాయి టి ఎల్ యం మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యం ఈ ఓ బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. టి ఎల్ యం మేళాలో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. అద్భుతంగా బోధనోపకరణలను తయారు చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ యం ఓ దుంకుడు శ్రీనివాస్, యం పి డి ఓ శ్రీనివాస్ రావు, ఎమ్మార్వో కృష్ణయ్య, యం ఈ ఓ బలరాం, కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుచ్చారెడ్డి, అశ్విని చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, సుచరిత, గౌరి శంకర్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, శంకర్, కృష్ణయ్య, పవన్, సుదర్శన్ గౌడ్, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** పర్యావరణం కన్నతల్లి లాంటిది ప్రాణుల మనుగడ పర్యావరణం పై ఆధారపడి ఉంటుంది పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం కాపాడడం మన అందరి బాధ్యత అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ ఇండ్లల్లో గణపతిని పూజించే వారంతా మన పురాతన శాస్త్రోక్తమైన సాంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కరగవు అదే మట్టితో చేసిన విగ్రహాలైతే వెంటనే రెండు మూడు గంటల్లో కరగడం జరుగుతుందన్నారు. పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంతమేరకు కాపాడాలని కోరారు మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని మన పండుగలోనే పరమార్థం మన ఆరోగ్యం ప్రకృతిని కాపాడుతుందని వారు తెలిపారు.

# నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.

- మరో 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంత్రి పొంగులేటికి వినతి
- గణప సముద్రం భూ నిర్వాసితులకు వారి డిమాండుకు తగ్గట్టుగానే నష్టపరిహారం
- వే సైడ్ మార్కెట్ తో తొలగిన ఇబ్బందులు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** రానున్న 3 సంవత్సరాల్లో వనపర్తి నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యమని, వనపర్తి నియోజకవర్గాన్ను సంబంధిత గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దత్తత నియోజకవర్గం గా తీసుకోవడం జరిగిందని ఇళ్ల మంజూరుకు ఇబ్బందులు ఏమి ఉండవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.1కోటి 90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను ఆయన ప్రారంభించారు. ఈ మార్కెట్ నిర్మాణంతో ఖిల్లా ఘణపురం మండల చిరు వ్యాపారులందరికి మార్కెట్ ఇబ్బందులు తొలిగాయని ఆయన తెలిపారు. మార్కెట్లో వ్యాపారాస్తులకు డిప్పు పద్ధతి ద్వారా వారి వారి స్థలాలను కేటాయిస్తారని అప్పటివరకు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం మండల పరిధిలోని 30 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 23 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించే ఎమ్మెల్యే మాట్లాడారు. 20 నెలలో కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు. రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి నేడు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సన్న బియ్యం పంపిణీ నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే నేడు హామీలను అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు యూరియా కొరత ఎక్కడ లేదని మనకు ఇవ్వాల్సిన యూరియాను ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల ఇబ్బందులతో ఆటలాడుకుంటుందని ఆయన విమర్శించారు. వనపర్తి నియోజకవర్గంలో గతంలో తవ్విన కెనాల్లకు బొక్కలు పెట్టి అభివృద్ధి చేశామని బిల్లులు దండుకున్న నాయకులు ఎవరో ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే వాక్యానించారు. ఘణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు వారి డిమాండ్ కు తగ్గట్టుగానే ఎకరాకు 12 లక్షల 60 వేల రూపాయలను చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో అభివృద్ధి కేవలం శిలాఫలకాలకే పరిమితమై ఉండేదని నేడు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు ఎంతో వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో ఉండే ప్రతి వ్యక్తిని మీరు గెలిపించాలని ఇతరులు గెలిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు విజయ్ కుమార్, సాయి చరణ్ రెడ్డి క్యామ వెంకటయ్య, వెంకట్రావు, రవి నాయక్, ఆగారం ప్రకాష్ యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, గంజాయి రమేష్ మార్కెట్ యార్డ్ పెద్దమందడి మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లే యూరియా కొరత

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్

రాష్ట్రంలో యూరియా కొరత తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



**కల్వకుర్తి,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లే యూరియా కొరత ఏర్పడిందని జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ పేర్కొన్నారు. కల్వకుర్తిలో మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన పూర్తిస్థాయిలో యూరియా నిలువలు లేకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఇక్కట్లను ఎదుర్కొంటుంటే, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు చోద్యం చూస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైన నెట్టే ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలోని రైతాంగాన్ని రైతులని మోసం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలు నడుపుతున్నటువంటి రేవంత్ సర్కార్ ఇక నైనా రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎరువుల కొరత పైన ముందు చూపు లేకపోవడం వ్యవసాయ రంగంపై అవగాహన లేకపోవడం వలనే నేడు రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రోడ్లపైకి రైతన్నలు వచ్చి నిరసనలు తెలుపుతున్న కాంగ్రెస్ తరపున చోద్యం చూస్తుంది.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 10 సంవత్సరాలలో ఏనాడు రైతులకు యూరియా కొలతలు లేకుండా పూర్తి ప్రణాళికతో రైతులకు సకాలంలో అందించిన బి పార్టీ, కేసిఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో రైతులకు నిరంతర 24 గంటల విద్యుత్ అందించి,రైతులకు పంట వేసుకునే సమయానికి రైతుబంధు డబ్బులు వేసేవారు ,నాడు కెసిఆర్ ప్రభుత్వంలో పంటకు పంటకు ముందు రైతుబంధు డబ్బులు వస్తే, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు డబ్బులు వేస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు చనిపోయిన రైతులకు రైతు బీమా 5 లక్షల రైతు మరణించిన వారం రోజుల్లో చెక్కులు వచ్చేవని, కేసీఆర్ ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగం పైన సదస్సులు నిర్వహించి పల్లె పల్లెకు రైతు వేదికలను నిర్మించి, వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి,వ్యవసాయ రంగాన్ని రైతులకు అందగా నిలిస్తే.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతన్న నడ్డి విరిగే విధంగా ఎప్పుడొస్తుందో కరెంటు ఎప్పుడు పోతుందో తెలియక ఎమర్జెన్సీ కాలాన్ని తలపిస్తుంది.రాష్ట్రంలో రైతులకు సమయానికి రైతుబంధు డబ్బులు పడక రైతు పెట్టుబడికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు, అంజయ్య , పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తెలంగాణ జాగృతి నాయకులు పెరుమాళ్ళ కృష్ణ,ఆంజనేయులు, నరేందర్ చారి, తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతులతో ప్రకృతికి రక్షణ

మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ



**కల్వకుర్తి,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** వినాయక చవితి మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ ప్రతి సంవత్సరం కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతోందని కానీ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచే మార్పు అవసరమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయాలంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపల్ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, యడ్మ సత్యం,లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలురి రమేష్ బాబు, కల్వకుర్తి సి ఐ నాగర్జున లు హాజరై మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతులను మాత్రమే పూజిద్దాం పర్యావరణహితమైన పద్ధతిలో ఉత్సవాలను జరుపుకుందామన్నారు. వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు,శేఖర్, గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి, కిషన్, ముత్యాలు, రవి, భాస్కర్ రెడ్డి, వీరేష్, కృష్ణ, ప్రసాద్, ప్రవీణ్, శ్రీనివాసులు, వీరమల్ల శరత్, తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి సమీక్ష సమావేశం

విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్



**(ప్రజా జ్యోతి) 26/ఆగస్టు 2025** కృష్ణ మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్ గారు స్థానిక మండల వనరుల కేంద్రంలో జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న విద్యా సంబంధిత కార్యక్రమాలపై పాఠశాలల వారిగా సమీక్ష చేశారు.. అనంతరం క్రింది అంశాలపై శ్రద్ధ తీసుకోవాలి సూచించారు.. విద్యార్థుల, ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు 100% నమోదు బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యాబోధన విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా ఉపాధ్యాయులు దత్తత ఏ ఎక్స్ యల్ వెనుకబడిన విద్యార్థులకు కేటాయించాలి. యూత్ ఏకో క్లబ్ కమిటీలు చేయాలి లైబ్రరీ పీరియడ్ సమర్థవంతంగా నిర్వహించాలి ప్రతి రోజూ విద్యార్థుల పఠనోత్సవం జరగాలి నో బ్యాగ్ డే నిర్వహించాలి ప్రతి శుక్రవారం డ్రై డే చేపట్టాలి తదితర అంశాలపై సంపూర్ణంగా చర్చించారు.. అదేవిధంగా పదోన్నతుల ద్వారా కృష్ణ మండలాని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇద్దరు, హైస్కూల్ ఉపాధ్యాయులు ఆరుగురు జాయిన్ అయ్యారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం దండు శేఖర్, రామకృష్ణ, సూర్య కాంత్, ఈరన్న,రాఘవేంద్ర,విరుపాక్షప్ప, శివరాజ్, రవితేజ, తాయప్ప, ఆశప్ప,గంగాధర్ సిఆర్పి అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లు ప్రత్యేక దృష్టి సారించాలి





**నకిలీ విత్తనాలు, యూరియా**

**కృత్రిమ కొరత సృష్టించిన, అధిక రేటు కు విక్రయించిన డీలర్ పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి**

**యూరియా కు కొరత లేదు.. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు**

**ప్రతి యూరియా విక్రయించే పి. ఏ.సి.ఎస్., ప్రైవేట్ ఎరువుల డీలర్ షాపుల వద్ద ప్రభుత్వ అధికారిని నియమించి పర్యవేక్షణ చేసేలా బాధ్యతలు అప్పగించాలి**

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎం.ఎల్.సి.లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు, ఎస్.పి.లు, వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో యూరియా సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి**

**మహబూబ్ నగర్ ఆగస్టు 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రావు తెలిపారు. మంగళ వారం మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లు, జిల్లా వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో ఉమ్మడి జిల్లా లో జిల్లాల వారిగా యూరియా లభ్యత, సరఫరా, ఇండెంట్ ఎంత అవసరం సమీక్షించారు. ఈ సమావేశంలో ఎం.ఎల్.సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, నారాయణ పేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణికా రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, డి.సి.సి. బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు. సమావేశం లో ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి.లు జిల్లాల వారీగా పంటల సాగు అంచనా,సాగు అయిన పంటల వివరాలు, యూరియా ఇండెంట్,స్టాక్ లభ్యత, సరఫరా పై తీసుకున్న చర్యలు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి ఎరువుల డీలర్ లపై, నకిలీ విత్తనాలు విక్రయించిన, అధిక రేటుకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి.లను ఆయన ఆదేశించారు. యూరియా పంపిణీ జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయని వాస్తవంగా కేంద్రం నుండి రావాల్సిన 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఇంకా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని తెలిపారు. పూర్తిగా యూరియా వస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది రాదని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్రంతో, కేంద్ర మంత్రులతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేటు షాపులలో ఎక్కువ రేటుకు యూరియా విక్రయిస్తూ యూరియాతోపాటు గ్రాన్యూల్స్ కొంటేనే ఇస్తామని చెబుతున్నారని అలాంటి షాపులు కానీ సొసైటీలలో కానీ అధిక ధరలకు విక్రయిస్తే వాటిని వెంటనే సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రైతులలో యూరియా దొరకదేమో అనే భయాందోళనలు ఉండకుండా వారికి నచ్చ చెప్పాలన్నారు. యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ఎప్పటికప్పుడు రేకుల వారీగా వచ్చిన యూరియా ఇండెంట్ ను అవసరం ఉన్న చోట సమర్థంగా పంపిణీకి కి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్ డీలర్ ల వద్ద ఉన్న స్టాక్ సక్రమంగా సరఫరా అయ్యేలా ఆయా జిల్లా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి ఎరువుల షాప్, పి.ఏ.సి.ఎస్, ఆగ్రో సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క షాప్ కు ఒక అధికారిని నియమించాలని,వారికి బాధ్యతలు అప్పగించాలని, యూరియా ఇండెంట్ ఎంత వచ్చింది స్టాక్ లభ్యత ఎంత ఉంది,ఎంత సరఫరా చేశారు తదితర విషయాలపై పక్కాగా మానిటర్ చేయాలని అన్నారు. పోలీస్ అధికారులు కూడా వ్యవసాయ అధికారులు, ప్రతి షాప్ వారిగా నియమించిన అధికారులతో సమన్వయం చేసుకోవాలని, యూరియా సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. యూరియా, ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్న ప్రైవేట్ డీలర్లతో, శాసన సభ్యులతో జిల్లా కలెక్టర్ లు సమావేశం నిర్వహించి వారికి యూరియా సరఫరా పై తగు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. అదే విధంగా జిల్లాలో మండలం నుండి గ్రామానికి కావలసిన యూరియా రైతులకు సరఫరా చేసేలా ప్రయోగాత్మకంగా ఒక మండలం ను తీసుకొని యోచన చేయాలని ఆయన సూచించారు. సాగుకు అవసరమయ్యే యూరియా సరఫరాపై వాస్తవిక కోణంలో కావలసిన యూరియా కు అధికారులు ఇండెంట్ పెట్టాలని సూచించారు. నానో యూరియా వాడకం ప్రయోజనాలు గురించి కూడా వ్యవసాయ అధికారులు రైతులకు వివరించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ లు జిల్లాలో యూరియా వచ్చిన సరఫరాపై ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా వివరించాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం లో వరి సాగు మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే ఎక్కువగా నార్లు వేశారని నియోజకవర్గం రైతులు ఎక్కువ మొత్తంలో కొని నిల్వ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సెంటర్ ను వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయాలని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని అవసరమైన మేర సరఫరా చేస్తామని వారికి భరోసా ఇవ్వాలని ఆయన తెలిపారు. కొంతమంది డీలర్లు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించి రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రైవేట్ డీలర్ లు యూరియా తో పాటు గుళికలు తీసుకోవాలని రైతులను, ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలను కూడా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని ఆయన అన్నారు. అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సరఫరా చేయకుండా దాచి ఉంచి కృత్రిమ కొరత సృష్టించి రేటు పెంచి అమ్ముతున్నారని, రైతులు యూరియా వస్తలేదని ఆందోళన చెందుతున్నారని, వచ్చిన యూరియాను శాస్త్రీయంగా వాడితే సరిపోతుందని రైతులకు ఆవగాహన కలిగించాలని అన్నారు ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు సక్రమంగా సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నారాయణపేట శాసనసభ్యురాలు పర్ణికా రెడ్డి మాట్లాడుతూ యూరియా సరఫరాలో లోడు సమయానికి రావడం లేదని సమయానికి వచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని అదేవిధంగా అధికారులు యూరియా సరఫరా నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా పై అధికారులు పర్యవేక్షించి సక్రమంగా సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచించారు మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి దేవరకద్ర, ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చి యూరియాను కొనుగోలు చేస్తారని, జిల్లా కేంద్రంలోని ఎరువుల షాపులకు ఎక్కువ యూరియా కేటాయించాలని కోరారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లో వెల్దండ ఊరుకొండ మండలాలకు యూరియా ఎక్కువగా సరఫరా చేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.జానకి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, నారాయణపేట ఎస్. పి. యోగేష్ గౌతమ్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్.పి. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎస్. పి.రావుల గిరిధర్ గద్వాల్ కలెక్టర్ బి. ఎం. సంతోష్ , ఎస్. పి. శ్రీనివాస్ రావు లు, మహబూబ్ నగర్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలు

**జడ్చర్ల, ఆగస్టు 26, ప్రజా జ్యోతి :** గత పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలు రసవత్తరంగా ముగిసాయి. మంగళవారం ఉదయం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు వడ్ల కృష్ణయ్య పోటీ పడగా ఆయనకు పోటీగా ఉన్న రమేష్, శ్రీధర్, నరేందర్ లపై పైచేయి సాధించిన వడ్ల కృష్ణ విజయతీరాలను అందుకున్నారు. ప్రధాన కార్యదర్శికి ఇద్దరు అభ్యర్థులు పోటీ పడగా సుల్తాన్ కు 23 ఓట్లు, ఎడ్ల బాబాయ్ కు 23 ఓట్లు రాగా టాస్ లో సుల్తాన్ కు విజయం వరించింది. ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా శేఖర్ తెలుగు, జాయింట్ సెక్రటరీగా మల్లేష్, ట్రెజరర్ గా సాకలి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఎన్నికలు వివిధ కోణాలలో పరిశీలించిన ఆయా పార్టీల నేతలు, కుల సంఘాల నేతలు తదితరులు ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంతో ఉత్కంఠతో సాగిన ఈ ఎన్నికలు అనేకమంది రకరకాలుగా చర్చించుకున్న అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ గెలుపు ధీమాతో ఓట్లను అడిగారు. ఇదిలా ఉండగా కొందరు తమ వర్గం వారికి ఓట్లు వేస్తారని భావించి విఫలమయ్యారు. ఏది ఏమైనా సీనియారిటీకి మంచితనానికి 51 మంది జర్నలిస్టులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని వడ్ల కృష్ణయ్యను మెజారిటీతో గెలిపించడం పట్ల పట్టణ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటు ముందుకు సాగాలని ప్రజలకు



రాజకీయ నాయకులకు వారధిగా ఉంటూ ప్రజలను మేల్కొల్పే విధంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. సందర్భంగా విజయం సాధించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, సుల్తాన్ తదితరులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతామని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అందరికీ అందుబాటులో ఉంటూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఎన్నికలు నిర్వహించిన ఫోర్ మెన్ కమిటీ అధికారులకు, ఎన్నికల నిర్వహణ అధికారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మదర్ థెరిస్సా 115.వ జయంతి వేడుకలు



కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ లో వార్డెన్ రవీందర్ రెడ్డి మదర్ థెరిసా గురించి చెబుతున్నప్పుడు ఆసక్తిగా వింటున్న విద్యార్థులు.

విశ్వమాత మదర్ థెరిస్సా అన్నార్తులకు అమ్మ మదర్ థెరిస్సా

అనాధలకు కడుపు నింపిన అమ్మ రోగులను ఆదరించిన దీనుల మాత మదర్ థెరిస్సా

**చిన్నబావి, మండలం ఆగస్టు 26: (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కోపునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో మంగళవారం ఉదయం జరిగిన ప్రార్థన సమయంలో మదర్ తెరెస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మదర్ తెరెస్సా సేవల గురించి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన విషయాలను తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ "మదర్ తెరెస్సా యుగోస్లావియా దేశంలో జన్మించి 1929లో భారతదేశానికి వచ్చారు. అనంతరం పేదలు, అనాథలు, రోగులు, నిరుపేదలకు తన జీవితాన్నంతా అంకితం చేశారు. 1950లో కోల్‌కతాలో 'మిషనరీస్ ఆఫ్ చారిటీ' అనే సంస్థను ఏర్పాటు చేసి, సమాజంలోని వెనుకబడినవారికి సేవ చేశారు. ఆమె సేవలకు గుర్తింపుగా 1962లో భారత ప్రభుత్వం పద్మశ్రీతో, 1980లో భారతరత్నతో సత్కరించింది" అన్నారు.అలాగే ఆయన విద్యార్థులను ఉద్దేశించి "మనం ప్రతిరోజూ ఉచ్చరిస్తున్న 'భారతదేశం నా మాతృభూమి' అనే గేయాన్ని రచించినవారు పైనమర్రి వెంకట సుబ్బారావు అని గుర్తుంచుకోవాలి. అన్నారు అనాధలకు కడుపు నింపిన అమ్మ అవమానాలు అధిక మించిన మించినది అనాథ ఆశ్రమాలు కట్టించింది కుష్టి ఎయిడ్స్ రోగులను ఆదరించి వారికి సేవలు చేసిన. మాతృమూర్తి మదర్ థెరిస్సా.మంచి పనికి మించిన పూజ లేదు మానవత్వానికి మించిన సంపద లేదు మనిషికి మరణం ఉంటుంది కానీ మంచితనానికి మరణం ఉండదు ప్రతి వాళ్ళు గొప్ప సేవలు చేయలేకపోవచ్చు కానీ చేసిన చిన్న సేవ గొప్పగా ఉండాలి మన్నించే స్వభావాన్ని కలిగి యుండాలి మంచిని చేయండి మంచిని చేసేందుకు ప్రయత్నించండి నిశ్చయంతో పనులు చేయండి మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా మీ చేతిలో ఉన్న భవిష్యత్తు శ్రమించు ఎదుటివారిని చూసి ప్రేమపూర్వకంగా నవ గలిగితే అదే వారికిచ్చే మనిషిని మనిషిగా గౌరవించు ఎదుటివారికి సహాయం చేసే లక్షణాలను అలవర్చుకున్న అప్పుడే మదర్ తెరిసా నిజమైన ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతాం కాబట్టి ప్రతి వ్యక్తి మదర్ తెరిసా మనస్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని అలాగే విద్యార్థులు స్కూల్‌కి వెళ్తూ ఎక్కడైనా కలుషిత నీరు తాగరాదు. దానివల్ల వాంతులు, అనారోగ్యం కలుగుతాయి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు నరేష్, గోవిందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**కల్వకుర్తి, ఆగష్టు 26 ( ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులలో మురికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను, రోడ్డుకు ఆనుకుని ఉన్న పిచ్చి మొక్కలను స్వయంగా దగ్గరుండి తొలగించారు. ఆనంతరం వార్డులలోని ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వర్షాల వల్ల వార్డులలోని చెత్తను ప్రతిరోజు శుభ్రం చేస్తూ దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వన మహోత్సవంలో భాగంగా గచ్చు బావి రోడ్లో నాటుతున్న మీడియా ప్లాంటేషన్ మొక్కలను, పార్క్ లను పర్యవేక్షించారు. కమిషనర్ వెంట సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నారాయణపేట జిల్లా బీపీఎం లకు మొబైల్ ఫోన్లు,బయోమెట్రిక్ మంత్ర డివైజ్ లు పంపిణీ

**ముఖ గుర్తింపు యాప్ ద్వారా చేయుత పెన్షన్ పంపిణీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు26:** పెన్షన్ విభాగం డిఆర్ డి ఏ నారాయణపేట జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ నారాయణ పేట మరియు జిల్లా పోస్ట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బీపీఎం (బ్రాంచ్ పోస్ట్మాస్టర్ల)కు సాంసంగ్ మొబైల్ ఫోన్లు మరియు మంత్ర డివైజ్ లు పంపిణీ చేయడం జరిగినది.జిల్లాకు సెర్ప్ కార్యాలయం హైదరాబాదు నుండి 137 సాంసంగ్ మొబైల్స్ మరియు 137 మంత్రా డివైజ్ లు రావడం జరిగింది వాటిని1. స్వప్న బీపీఎం జలాల్పూర్,2.గౌతమి బీపీఎం జాజాపూర్, 3 నరసన్న బీపీఎం తిప్రస్పల్లి, 4 శ్రీనివాస్ బీపీఎం లోకుర్తి ,5 తేజ బీపీఎం కంసాన్పల్లి తదితరులకు గౌరవ జిల్లా కలెక్టర్ మేడం మొబైల్ ఫోన్లు ,మంత్ర డివైజ్ లు అందించడం జరిగింది జులై మాసానికి సంబంధించిన పెన్షన్లు 68,973 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ. 17,72,77,856 రూపాయలు జులై మాసానికి సంబంధించిన వాటిని రెండు మూడు రోజుల తరువాత నుండి ముఖ గుర్తింపు యాప్ ద్వారా పంపిణీ చేయడం ప్రారంభమవుతున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,నారాయణపేట పిడి మొగులప్ప,జయన్న డిపిఎం జుబేర్ పోస్టల్ ఇన్స్పెక్టర్, సి ఓ రాజేందర్, ఉమాకాంత్ మెయిల్ వెర్షర్, మరియు వివిధ గ్రామాలకు సంబంధించి చెందిన బీపీఎం లు పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు అందరికీ కలగాలి

-పర్యావరణ హిత వినాయక చవితి జరుపుకుందాం
-జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : 26 ఆగస్ట్ ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ గణనాథుడి పూజ ద్వారా ప్రతి ఇంటికి సుఖసంతోషాలు,శాంతి, ఐశ్వర్యం కలగాలని అన్నారు. గణేశుడు జ్ఞానానికి, విజ్ఞానానికి,ఐశ్వర్యానికి ప్రతీక అని మనం చేసే ప్రతి కార్యం విజయవంతం కావాలంటే ముందుగా గణనాథుని స్మరించుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని, వినాయక చవితి పర్వదినం మన కుటుంబాలకు, సమాజానికి ఉత్సాహాన్ని, శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని, ఉత్సవాలను జరుపుకునేటప్పుడు పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడం మనందరి బాధ్యత అని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు హానికరమైన రంగులు వాడటం వల్ల జలమూలాలు కలుషితం అవుతాయని, మట్టి విగ్రహాలను ప్రతిష్టించి,సహజ పదార్థాలతో పూజలు జరపడం పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. పండుగ ఆనందం, భక్తి భావం,పర్యావరణ సమతుల్యత,ఇవన్నీ కలగలిపేలా మనం ఉత్సవాలు జరుపుకోవాలి



కలెక్టర్ అని సూచించారు ప్రజలు శాంతియుత వాతావరణంలో, పరస్పర సహకారాలతో,స్నేహ భావంతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని గణనాథుడి కృపాకటాక్షాలతో నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నానని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి

వికారాబాద్ జిల్లాలో కలిపి చార్మినార్ జోన్ లోకి తీసుకోవాలి
లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన అధికార పార్టీ నాయకులు
స్థానిక ప్రజల సమస్యలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు ఎందుకు
బిజెపి నేత ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 26.** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి నేత ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప హాజరై ఆయన మాట్లాడుతూ గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపి చార్మినార్ జోన్ లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చార్మినార్ జోన్ లోకి గండీడ్ మండలాన్ని కలిపితేనే స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నిరుద్యోగులు. ఉద్యోగులు విద్యార్థులు రకరకాలుగా సమస్యలను ఎదుర్కొంటూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవా ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే అధికారం ఎందుకని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ సత్తా చూపించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలో బిజెపి పార్టీ నుంచి ఎంపీపీ జడ్పిటిసి గెలిసి చూపించాలని వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. వివిధ గ్రామాల్లో బిజెపి పార్టీ నుంచి పోటీ చేసిన ప్రతి సర్పంచిని గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి. మాజీ ఎంపీపీ కొమిరే లక్ష్మయ్య బిజెపి సీనియర్ నాయకులు ఏవి రాములు మాజీ బిజెపి మండల అధ్యక్షులు ప్రభు నాయక్. మైపాల్ గౌడ్. బీజేవైఎం మండల అధ్యక్షుడు రవీందర్. జనరల్ సెక్రెటరీ కుడుముల రాజు. కిషన్ మోర్చా మండల అధ్యక్షులు సంటెం వెంకటయ్య. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు. సంతోష్ నాయక్. బాలయ్య. బూత్ అధ్యక్షులు సంగమేశ్వర్. కృష్ణయ్య. రఘు. వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు భద్రేశ్వర్ కృష్ణయ్య. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల పండుగ..

**దేవరకద్ర ఆగస్టు 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని డోకురు, బలు సు పల్లి కౌకుంట్ల మండల కేంద్రంలో మంగళవారంసాయంత్రం ప్రజలు బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా దేవాలయాన్ని తీర్చి దిద్ది అలంకరణ చేశారు. మహిళలు బోనపు కుండలను అలంకరణ చేసి ఊరేగింపుగా దేవాలయం వద్దకు వచ్చి ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి మహిళలుమొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ చిట్టెం నర్సిరెడ్డి జయంతి

**(ప్రజా జ్యోతి) ఆగస్టు/26/2025**



మక్తల్ మాజీ శాసన సభ్యులు దివంగత నేత చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలను కృష్ణ మండల పరిధిలోని టైరోడ్ ఘనంగా నిర్వహించారు అంతరం ఆయన విగ్రహానికి పుల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కృష్ణా మండల పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ నర్సిరెడ్డి ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న గొప్ప ప్రజానాయకులు వారి ఆలోచనలు ప్రజల పట్ల చూపిన మమకారం నిస్వార్థ సేవా తత్పరత నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకం అయన రాజకీయ జీవితం మొత్తం ప్రజల సంక్షేమం కోసం అంకితమై ఉండటం గర్వకారణం ఈ సందర్భంగా ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తామని మనమందరం సంకల్పించుకోవాలి అన్నారు ఆయన జ్ఞాపకార్థం హిందూపూర్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకి నోట్ బుక్స్ అలాగే పెనులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శివప్ప తిప్పాయ రాజప్ప గౌడ్ సంతోష్ భీమ్ శంకరప్ప సురేష్ తిమ్మన వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా టీఎల్ ఎం మేళా

**టిఎల్ఎం మేళాతో బోధన ప్రమాణాలు పెరుగుతాయి**
**ఎంఈఓ రాజు నాయక్.ఎంపీడీవో నరేందర్ రెడ్డి.**




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 26.** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు నిర్వహించిన టి ఎల్ ఎం మేళ ఆకట్టుకుంది. మహమ్మదాబాద్ మండలంలోని ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాలల టీచర్లు తయారుచేసిన వివిధ రకాల బోధనోపకరణాలు స్టాల్లలో ఉంచారు. ఎంఈఓ రాజు నాయక్.ఎంపీడీవో నరేందర్ రెడ్డి.న్యాయ నిర్ణేతలు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాష్ .స్టాళ్లను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ బోధన అభ్యసన సామాగ్రి వలన విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని బోధించిన ప్రతి అంశం మర్చిపోకుండా నేర్చుకుంటారనిఅలాగే ఉపాధ్యాయులకు బోధన ప్రమాణాలు మెరుగుపడతాయనిఅన్నారు. టి ఎల్ ఎం మేళాలవలన విద్యార్థులకు తాము ప్రయోగాలు చేసేందుకు ఉత్సాహం కలుగుతుందని టీచర్లు చెప్పిన పాఠాలు మర్చిపోకుండా జ్ఞాపకం పెట్టుకుంటారని పేర్కొన్నారు. ప్రతి స్కూల్ నుండి మంచి మంచి బోధనోపకరణాలు తయారు చేశారని అన్నారు. మహమ్మదాబాద్ ప్రాథమిక పాఠశాల నెంబర్1. ప్రాథమిక పాఠశాల నెంబర్ 2. సంగాయిపల్లి పాఠశాలలు మొదటి బహుమతి కి ఎంపికయ్యాయి. దేశాయిపల్లి. నంచర్ల .లింగాయపల్లి.పాఠశాలలు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యాయి. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి.విజయ్ కుమార్ గౌడ్.భీమ్ రెడ్డి. శ్రీనివాస్.అన్నపూర్ణ.ఖాదర్ వెంకటయ్య. అంజ్య. తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.